# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజల బతుకులు ఆగం


- బీఆర్ఎస్ పాలనలో సుభిక్షం
- జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్
- వట్‌పల్లి మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభం


వట్‌పల్లిలో వాటర్‌ట్యాంక్ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

అందోల్/ వట్‌పల్లి, అక్టోబర్ 4 : కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయని, తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లె సు భిక్షంగా ఉన్నదని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో ఆచరణలో సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇక్కడ ఇచ్చే హామీలను అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయాలని సవాల్ విసిరారు. జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్‌రెడ్డితో కలిసి వట్‌పల్లి, పాలడ్గు, షాద్‌నగర్(గట్‌పల్లి) గౌ్రెకల్, నాగులపల్లి, నిర్జెప్ల, మర్వెల్లి, గౌతాపూర్ గ్రామాల్లో బుధవారం పర్యటించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు కార్యాలయాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. పల్లెప్రగతి ద్వారా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు సమకూరయని తెలిపారు. పాలడ్గులో వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభించి, షాద్‌నగర్‌లో పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, గృహలక్ష్మి ప్రొసీడింగ్ పేపర్లు అందజేశారు. మండలకేంద్రం వట్‌పల్లిలో ఎమ్మార్సీ భవనం, వాటర్‌ట్యాంక్ ప్రారంభించారు. రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గృహలక్ష్మి ప్రొసిడింగ్ పేపర్లు, బతుకమ్మ చీరలు, యువకులకు క్రికెట్ కిట్లు, ఇతర ఆట పరికరాలు, పొదుపు సంఘాలకు ఫ్యాన్లు అందజేశారు. గౌ్రెకల్‌లో సీసీరోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించి, మహిళలకు చీరలను అందజేశారు. నాగులపల్లి, పల్వట్లలో సీసీ రోడ్లు, ఇతర పనులు ప్రారంభించి మహిళలకు బతుకమ్మ చీరలు, లబ్ధిదారులకు గృహలక్ష్మి పత్రాలు, క్రీడాపరికరాలు అందజేశారు. నిర్జప్లలో 'ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు, సీసీరోడ్లు, కేసీఆర్ ఫంక్షన్‌హాల్ ప్రారంభించారు. నిర్జప్లలో సర్పంచ్ నందినీ వీరారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తు స్వాగతం పలికారు. గౌతాపూర్, మర్వెల్లి గ్రామాల్లో సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయలు**

వట్‌పల్లి మండలం నిర్జేప్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వరం చైర్మన్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రేడ్‌ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, డిక్కీ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాహుల్‌కిరణ్, ఏఎంసీ మాజీ చైర్మన్ రజినీకాంత్, ఎంపీపీ కృష్ణవేణి, రైతుబంధు మండలాధ్యక్షుడు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వినోద్‌గౌడ్, వైస్‌ఎంపీపీ నాగరాణీబస్వరాజ్, ఎంపీటీసీలు నర్సింహులు, కవితా గోపాల్‌రెడ్డి, సుజాతా ఎల్లయ్య, సర్పంచ్‌లు సురేఖాబుద్ధిరెడ్డి, రమేశ్, నారాయణ గౌడ్, ఖయ్యూంపాషా, నవనీతాసుభాశ్‌గౌడ్, శోభారాణి సంతోశం, విజయ్, నాయకులు పల్వట్ల జగదీశ్వర్, వీరేశం, సుభాశ్, మల్లేశం, రాజేశ్వర్‌గౌడ్, నరేశ్‌గౌడ్, మధు, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, యా దగిరి, ప్రకాశం, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.


నిర్జప్లలో కేసీఆర్ ఫంక్షన్‌హాల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్, జడ్పీ చైర్‌పర్సన్

# బాధ్యతల స్వీకరణ

- ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించబడిన బక్కి వెంకటయ్య
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 4 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బక్కి వెంకటయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ భవనంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, మంత్రి తన్నీరు హరీశ్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**దుబ్బాక నుంచి తరలివెళ్లిన నాయకులు**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బక్కి వెంకటయ్యకు దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నేత రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు, ఆస యాదగిరి, ఆస స్వామి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ద చీకోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, నాయకుడు గన్నె భూంరెడ్డి, అధికం బాలకిషన్‌గౌడ్, కొత్త కిషన్‌రెడ్డి, బానాల శ్రీనివాస్, నారాగౌడ్, మనోహర్‌రెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, బండిరాజు, సంజీవరెడ్డి, నగరం రవి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న దుబ్బాక బీఆర్ఎస్ నాయకులు

# అల్లరి




**చెప్పుకోండి**

1. కొలతలను ప్రవేశపెట్టింది ఎవరు?
2. దేశంలో అత్యధిక జాతీయ పార్కులు (9) ఉన్న రాష్ట్రం?
3. కాలేయం స్రవించే రసం పేరు ఏమిటి?



**పదసృష్టి**

**కింది** పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everyone


Ex : One



**మంచి మాట**

**విజయం** కలిగిందని విర్రవీగకు. అపజయం కలిగిందని నిరాశపడకు. విజయమే అంతం కాదు. అపజయమే తుదిమెట్టు కాదు.

• **స్వామి వివేకానంద**




**కథ**

## కృషితో నాస్తి దుర్భిక్షం

**సిరిమల్లిపేట** గ్రామంలో సిరపయ్య అనే శ్రామికుడు ఉండేవాడు. ఆ ఊరివారి బట్టలన్నీ తానే ఉతికేవాడు. అతని కొడుకు రాములు. ఆ ఊరి బడిలోనే ఐదో తరగతి చదివేవాడు. రాములు ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి బట్టలు తెచ్చేవాడు. ఒకరోజు ఆ ఊరిపెద్ద.. ''ఒరేయ్ రాములు! ఇక నువ్వు చదువు మానేసి, మీ నాన్నకు సహాయం చేయరా! బట్టలుతికి బతకరా!'' అని సలహా ఇచ్చాడు. దానికి రాములు.. ''లేదు దొరా! నేను ఇంకా చదివి కలెక్టర్ అవుతా!'' అన్నాడు. అది విన్న ఊరిపెద్ద నవ్వి.. ''మరి నీ చదువుకోసం పైసలు ఎక్కడి నుంచి వస్తాయిరా!?'' అని రెట్టించి అడిగాడు. ''బట్టలు ఉతుకుతూ.. దొరికిన పని చేసుకుంటూ సదువుకుంట దొరా!'' అని సమాధానం చెప్పాడు రాములు. ఆ పల్లెటూరి పిల్లగాడు.. పశువులు మేపాడు. బట్టలు ఉతికాడు. కష్టపడి సంపాదించిన డబ్బుతో పుస్తకాలు కొనుక్కొని బుద్ధిగా చదువుకున్నాడు. ''ఈ చదువులు మనకు వద్దురా! కులవృత్తి చేసుకోరా!'' అని తండ్రి ఒత్తిడి తెచ్చాడు. కొడుకు తన మాట వినడంలేదని ఊరిపెద్దకు ఫిర్యాదు కూడా చేశాడు. ఊరిపెద్ద రాములును పిలిపించి.. ''కాళ్లు ఇరగ్గొడతా! సదువు లేదు. గిదువు లేదు.. బట్టలు ఉతికి బతుకు!' అని హెచ్చరించాడు. దాంతో.. ఊళ్లో ఉంటే చదువుకోవడం సాధ్యం కాదని ఇంటినుంచి పారిపోయాడు రాములు. హాస్టల్లో చేరి.. మంచి మార్కులతో పది పాసయ్యాడు. ఇంటర్మీడియట్‌లో జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించాడు. ట్యూషన్లు చెబుతూ.. ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. ఆ తర్వాత అధ్యాపకులు, కలెక్టర్ చొరవతో అమెరికాలోని యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. అక్కడి యాజమాన్యం రాములు ప్రతిభను చూసి.. అధ్యాపకునిగా నియమించింది. మూడేళ్లకే అత్యంత ప్రతిభావంతుడైన అధ్యాపకుడిగా పురస్కారం దక్కించుకున్నాడు రాములు. శ్వేతసౌధంలో.. అమెరికా అధ్యక్షుడి చేతులమీదుగా పురస్కారం అందుకున్నాడు. అందుకే పిల్లలూ.. 'కృషితో నాస్తి దుర్భిక్షం!' అంటారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు.

• **బల్ల కృష్ణవేణి**





**ఆ పదమేంటి?**

ఇచ్చిన అక్షరాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.


N O C R

**జవాబులు**

చెప్పుకోండి : 1. లార్డ్ కెల్విన్, 2. మధ్యప్రదేశ్, 3. పైత్య రసం
ఆ పదమేంటి? : CORN

**తేడాలు కనిపెట్టండి**

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో గుర్తించండి.



**లిటిల్ హ్యాండ్స్**



ఎస్. లాస్య, రాయపోల్



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా:
zindagi@ntnews.com